# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం 4.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 3 :** నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్ర చికిత్సలు విజయ వంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరె క్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందా నికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యా ధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానిం చారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వ హించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వా రా ఉచితంగా నిర్వ హిం చడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు.

### పరాజయం ఆరంభం

# కమలానికి డేంజర్ బెల్స్

## ప్రజావ్యతిరేకత బట్టబయలు



- 3 దశాబ్దాలుగా ఓటమెరుగని చోట దారుణ పరాజయం
- బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు దిమ్మ తిరిగే షాక్
- బాంకీపూర్ ఉపఎన్నికలో ప్రశాంత్ కిశోర్ గెలుపు

**19 వేల పైచిలుకు మెజారిటీతో ఘన విజయం**

- మూడుచోట్ల బైపోల్.. బీజేపీకి దక్కింది ఒక్కటే
- మధ్యప్రదేశ్ దతియాలోనూ కమలం పరాజయం
- గుజరాత్ మంజల్‌పూర్‌లో పడిపోయిన మెజారిటీ
- జెన్‌జీ నిరసనల ప్రభావమేనంటున్న విశ్లేషకులు



8లో..



కె.ఆర్ ఉన్నమాట

బీహార్‌లో బీజేపీ కంచుకోట బద్దలైంది. బాంకీపూర్ అసెంబ్లీ ఉపఎన్నికలో జన్ సురాజ్ వ్యవస్థాపకుడు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చరిత్ర సృష్టిం చారు. బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాను 19,324 ఓట్ల తేడాతో ఓడించి తన పార్టీకి ఆయన తొలి ఎన్ని కల విజయాన్ని అందించారు. బీహార్‌లో 30 ఏండ్లకు పైగా కమలం పార్టీ కంచుకోటగా నిలిచిన బాంకీపూర్ అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకుని తన మొదటి ఎన్నికలోనే బీజేపీకి ఊహించని ఘోర పరాజయాన్ని ఆయన చవిచూపించారు. ప్రశాంత్ కిశోర్‌కు 64,151 ఓట్లు రాగా సిన్హాకు 44,827 ఓట్లు లభించాయి. ఆర్‌జేడీ అభ్యర్థి రేఖా గుప్తా 14,273 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు.

9లో..

**బీహార్‌లోని** బీజేపీ కంచుకోట అయిన బంకీపూర్ ఉపఎన్నిక కౌంటింగ్‌లో జన్ సూరజ్ పార్టీ (జేఎస్పీ) వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ బీజేపీకి గట్టి షాక్ ఇచ్చా రు. ఏప్రిల్‌లో రాజ్యసభకు ఎన్నికైన తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజీనామా చేయడంతో బంకీపూర్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే 1995 నుంచి బీజేపీ కంచు కోటగా ఉన్న బంకీపూర్ నియోజక వర్గం ఉప ఎన్నికలో తొలిసారి పోటీ చేసి విజయ ఢంకా మోగిం చారు. ఒక అసెం బ్లీకి జరిగిన ఉప ఎన్నికకు అంత ప్రాధా న్యత ఉందా? ఒక్క ఎమ్మెల్యే సీటు కోల్పోయినంత మాత్రాన బీజేపీ పార్టీకి వచ్చిన నష్టం ఏంటనే ప్రశ్నలు రావచ్చు. అయితే ఈ ఉప ఎన్నిక దేశ రాజకీ యాల్లో కీలక మలుపు కానున్నదనే సంకే తాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. వాస్తవా నికి ఏకచ్ఛత్రా ధిపత్యంగా కొనసాగతున్న మోడీ సర్కార్‌కు ఇటీవల ఎదురుదెబ్బలు మొదలయ్యాయి.

### సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లుకు

## లోక్‌సభ ఆమోదం



**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెం చేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ సోమ వారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల సంఖ్యను ప్రధాన న్యాయ మూర్తితో కలిపి 34 నుంచి 38కి పెంచుతూ జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే, నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, రామమందిర విరాళాల నిధుల దుర్విని యోగం ఆరోపణలపై విపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండటంతో ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు ఆమో దం పొందింది. ఆర్డినెన్స్ జారీని వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా మూజువాణి ఓటుతో సభ తిరస్కరించింది. సుప్రీంకోర్టు (న్యాయ మూర్తుల సంఖ్య) సవరణ బిల్లు-2026ను సభలో ప్రవేశపెట్టిన సందర్భంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ దాని గురించి వివరించారు. అనంతరం బిల్లుపై సభ్యులు మాట్లాడాలని సభాపతి ఓం బిర్లా కోరినప్పటికీ, విపక్షాల నినాదాలు కొనసా గడంతో బిల్లును ఓటింగ్‌కు పెట్టారు. దీంతో ఎలాంటి చర్చ లేకుండానే న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు-2026కు సభ ఆమోదం తెలిపింది. ఇటీవల జనన, మరణాల నమోదు చట్ట సవరణ బిల్లు కూడా లోక్‌సభలో చర్చ లేకుండానే ఆమోదం పొందింది. తాజా బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభను స్పీకర్ వాయిదా వేశారు.

# ఆగస్టులోనూ తక్కువ వర్షాలే

### 94శాతం లోటు నమోదయ్యే అవకాశం



**హైదరాబాద్, ఆగస్టు 3:** ఆగస్టులోనూ దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని శాటిలైట్ చిత్రాల ఆధారంగా వాతావరణ శాఖ వెల్లడించింది. పసిఫిక్ మహాసముద్రంపై మోస్తరు ఎల్‌నినో కొనసాగుతుండటంతో నైరుతి రుతుపవనాలు ఎప్పుడైనా బలహీ నపడే అవకాశమున్నదని అంచనా వేసింది. దీని ప్రభావంతో ఆగస్టులో సాధారణ వర్షపాతం కంటే 94 శాతం వరకు తక్కువగా నమోదు కావొచ్చని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ఆగస్టు నెల కూడా లోటు వర్షపాతంతోనే ప్రారంభమైంది. సోమవా రం వరకు 10.3 మి.మీ వర్షపాతం నమోదైంది. జూలైలో 227.4 మి.మీ సగటు వర్షపాతం కురువాల్సి ఉండగా, 224 మి.మీ నమో దైనట్టు అధికారులు వెల్లడించారు. సముద్రమట్టం వద్ద ఉన్న రుతు పవన ద్రోణి ప్రస్తుతం బికనీర్, ఢిల్లీ, లక్నో, పాట్నా మీదుగా మణి పూర్ వైపు కొనసాగుతూ సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్నదని, ఇది ఉత్తర అంతర్గత కర్ణాటక నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక, కేరళ, తమిళ నాడు మీదుగా కొమెరిన్ వరకు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో ద్రోణి బలహీనపడిందని తెలిపారు. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజులపాటు రాష్ట్రం లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పారు.

# యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ
- మరో 7 వేలకుపైగా పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది

9లో..

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి

**దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



వాస్తవం



# వీధి దీపాల మరమ్మతులపై దృష్టి సారించండి

## సామల్ కార్తీక్



**వాస్తవం : శేరిలింగంపల్లి :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి డివిజన్ పాపి రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, లింగంపల్లి గ్రామం, గోపీ,నెహ్రూ,ఆదర్శ్ నగర్‌లో వెలగని వీధి దీపాలను మార్చి నూతన దీపాలను ఏర్పాటు చేయాలని కోరుతూ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌ని కలిసి వినతి పత్రాన్ని అందించిన టీపీసీసీ కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్. బోనాలతో పాటు రానున్న వినాయక, దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్ట్యా మరమతుల పనులలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. గత ప్రభుత్వ పాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన వీధి దీపాలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పూర్తిస్థాయిలో ఉమ్మడి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాగు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పదేండ్లు మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కనీస వసతులు ఏర్పాటు చేయలేదు కానీ ఈ రోజు కొంత మంది వీడియోల కోసం అధికారులపై చిందులేయడాన్ని ఖండించారు. గత పదేండ్ల పాపాల పాలనపైన కనీస అవగాహన లేని ఎన్ ఆర్ ఐ, తనకు తాను బీఆర్ఎస్ నాయకుడిని అని చెప్పుకుని తిరిగే వ్యక్తి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం లేదని ఆరోపించడాన్ని వారి అమాయకత్వానికి నిదర్శనం అని అన్నారు. గతంలో ప్రతిపక్షాలను అధికారులు కనీసం కలిసే వారు కాదని కానీ నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులను గౌరవంతో కూర్చోబెట్టి ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రయత్నం చేస్తున్నారని ఇది చాలా మంచి పరిణామంగా అభివర్ణిస్తూ ఇది ప్రజా పాలనకు నిదర్శనం అని అన్నారు.అహంకారానికి దూరంగా ప్రజల కోసం పని చేస్తున్న అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య రాథోడ్, విద్యార్థి నాయకుడు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ మిల్లులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి

### సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

సీఎంఆర్ రైస్ ఎగవేత దారులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి ఆస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేస్తూ (సీపీఐ ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య కి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్ ) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర లాల్ కుమార్, జిల్లా నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్,డి. బ్రహ్మానందం, దొండ ప్రభాకర్, రత్నం తిరుపతి, తిరుపతి రెడ్డి, టియు నాయకులు పోష మల్లు, చంద్రయ్య, గణేష్ పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్య దర్శి డి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలపై చర్యలు

## సర్పంచ్ దామెర మల్లేశం





**వాస్తవం: మద్దూరు**

మద్దూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దామెర మల్లేశం ఆధ్వర్యంలో బాలల గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. బాలల హక్కుల పరిరక్షణ, విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించడం, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలనే ఉద్దేశంతో ఈ గ్రామ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ సభలో విద్యార్థులకు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశం కల్పించగా, వారు తమ పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా సభ దృష్టికి తీసుకువచ్చారు.విద్యార్థులు పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తరగతి గదుల్లో ఫర్నిచర్ కొరత, విద్యుత్ సమస్యలు, క్రీడా సామగ్రి, గ్రంథాలయ సదుపాయాలు, పరిశుభ్రత, ప్రహరీ గోడ, ఆట స్థలాల అభివృద్ధి వంటి పలు అంశాలను ప్రస్తావించారు. అలాగే మధ్యాహ్న భోజన నాణ్యత, తాగునీటి పరిశుభ్రత, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై కూడా తమ సూచనలు తెలిపారు.అంతేకాకుండా ఉపాధ్యాయుల బోధన విధానం, పాఠాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్నారా, సందేహాలను వెంటనే నివృత్తి చేస్తున్నారా, పాఠశాలలో విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయి, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా వంటి అంశాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థుల అభి ప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు తమ అనుభవాలను స్పష్టంగా వివరించడంతో అధికారులు వాటిని శ్రద్ధగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దామెర మల్లే శం మాట్లాడుతూ, గ్రామ భవిష్యత్తు బాలల చేతుల్లోనే ఉందని, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా సరైన పరిష్కార మార్గాలను అమలు చేయడం సులభమవుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన సమస్యలను సంబంధిత శాఖలకు నివేదించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అధికారులు, ఉపాధ్యా యులు మాట్లాడుతూ బాలల గ్రామ సభలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచన, ఆత్మ విశ్వాసం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే వేదికలని పేర్కొన్నారు. విద్యార్థులు నిర్భయంగా తమ సమస్యలు, సూచనలు వెల్లడించడం అభినందనీయ మని, వాటి పరిష్కారానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు గ్రామ అభివృద్ధిలో తమ పాత్రను చాటిచెప్పేలా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షకీల్ హమ్మద్,పంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం

### 27మంది విద్యార్థులకు అస్వస్థత


### వర్ధన్నపేట బీజేపీ అధ్యక్షుడు అడుప రాజు పరామర్శ



**వాస్తవం : వర్ధన్నపేట**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితమైన ఆహారం తిని 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. తీవ్రతను దృష్టిలోకి తీసుకుని విద్యార్థులను వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు, బీజేపీ అడుపరాజు ఆసుపత్రికి చేరుకొని బాధిత విద్యార్థులను పరామర్శించి వైద్యులతో సమీక్ష చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి సీరియస్‌గా ఉందని, అవసరమైతే త్వరగా సరైన చికిత్స అందాలని కోరారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన రేపాక విద్యార్థులు



**వాస్తవం : ఇల్లంతకుంట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి. మణికంఠ, టి. వర్షిత, ఆర్. రాహుల్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జి. రాధారాణి తెలిపారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన అథ్లెటిక్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి ఈ నెల 7న హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు.విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# మేడిపల్లిలో బోనాలకు ముస్తాబవుతున్న అమ్మవారి ఆలయాలు



**మేడిపల్లి : వాస్తవం :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ మేడిపల్లిలో ఆగస్టు 9న నిర్వహించనున్న బోనాల ఉత్సవాల సందర్భంగా దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ సందర్భంగా మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మేడిపల్లి లోని మహంకాలమ్మ టెంపుల్, విష్ణు పురి ఎంక్లేవ్ లోని అమ్మవారి ఆలయాన్ని మరియు వివిధ దేవాలయాలను సందర్శించారు.ఆయా ఆలయాల కమిటీ సభ్యులతో కలిసి బోనాల ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆలయాల వద్ద పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ వెలుగులు, భద్రతతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు.బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని తుంగతుర్తి రవి కోరారు.ఈ కార్యక్రమంలో భాస్కర్, నాగరాజు,ప్రణయ్, శరత్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### సహకార సంఘం ఆధ్వర్యంలో

# బీమా చెక్కు పంపిణీ



**వాస్తవం : లక్ష్మణ చందా**

లక్ష్మణ చందా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వ్యవసాయ ఋణం తీసుకున్న రైతు శనిగరపు అఖిల్ (పొట్టపెల్లి), గ్రామానికి చెందిన రైతు మరణించినందున కుటుంబానికి 200000/- రూపాయలు బీమా చెక్కును సహకార సంఘ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి , వైస్ చైర్మన్ సింగం వెంకట రాజు అందజేశారు. రైతుల కు సంఘం అన్ని విధాల అండగా ఉంటుందని రైతులు అందరూ విదిగా తమ ఆధార్ వివరాలను సంఘంలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ సాయి ప్రసాద్ సంఘ కార్యదర్శి వజీర్ పాషా , శ్రీనివాస్ రెడ్డి , లక్ష్మణ చందా మండల వివిధ గ్రామాల సర్పంచులు సంఘ సిబ్బంది రమణ, నర్సయ్య, సతీష్, సాయి, రాజేశ్వర్ ,వివిధ గ్రామల రైతులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

**25 మంది విద్యార్థులకు అస్వస్థత**

**హాస్టల్ విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

**వాస్తవం : వర్ధన్నపేట**

అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వర్ధన్నపేట ఎస్టీ ట్రైబల్ హాస్టల్ విద్యార్థులను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎస్టీ ట్రైబల్ గర్ల్ హాస్టల్ విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్‌కి వెళ్ళి పరామర్శించి,వారికి ధైర్యాన్ని చెప్పారు.విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం బాధాకరమన్నారు.వైద్యులు వెంటనే స్పందించి విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించారన్నారు.విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అంతేకాకుండా పూర్తి స్థాయిలో కోలుకునే వరకు వైద్యులు నిరంతరం పర్యవేక్షించాలని ఆసుపత్రి వైద్యాధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.కలెక్టర్,ఉన్నతాధికారులతో మాట్లాడి సంఘటనకు గల కారణాలను తెలుసుకొని, వాటిని పరిష్కరించి భవిష్యత్తులో ఇలాంటివి మరోసారి జరగకుండా చర్యలు చేపడతామన్నారు.త్వరలో హాస్టల్ ను సందర్శించి అవసరమైన వసతులను పరిశీలించి అధికారులతో మాట్లాడి విద్యార్థినులకు అండగా ఉంటామన్నారు.ఎవరికి ఎలాంటి హాని కలగలేదని,రాత్రి లేదా ఉదయం వరకు కోలుకుంటారని వైద్యులు చెప్పారని, విద్యార్థినుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించామన్నారు ఈ కార్యక్రమంలో



వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్,మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి,సొసైటీ చైర్మెన్ రాజేష్ ఖన్నా,మండల అధ్యక్షులు పోశాల వెంకన్న,పట్టణ అధ్యక్షులు ఈగ దామోదర్, మాజీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, నియోజకవర్గ, మండల, గ్రామ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.మొత్తం 196 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత పాల్గొన్నారు.

# కోమటి చేనులో పాఠశాలలో బాల గ్రామ సభ

**వాస్తవం : కాసిపేట**



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కోమటిచేను గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బాల గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిచేను గ్రామ సర్పంచ్ జాడి మాణిక్య పాఠశాలలోని విద్యార్థులను స్వయంగా కలిసి వారి యొక్క విద్య ఆరోగ్యం పరిశుభ్రత పోషణ మరియు క్రీడలపై సుదీర్ఘంగా విద్యార్థులతో చేర్చడం చర్చించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అవసరమైనటువంటి గ్రంథాలయం క్రీడా సామాగ్రి గురించి విద్యార్థుల ఇతర అవసరాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామాలు అభివృద్ధిలోకి రావాలి అంటే విద్యార్థులకు న్యాన్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహించవలసి ఉంటుందని, పాఠశాల లోని విద్యార్థులకు ఏ అవసరమైన తాము సమకూరుస్తామని తమ విద్యార్థులకు నాణ్యమైన విద్యను సరియైన పౌష్టికాహారాన్ని అందించాలని, అదేవిధంగా క్రీడల పట్ల శ్రద్ధ తీసుకొని తమ గ్రామంలోని విద్యార్థులను అన్ని రంగాలలో రాణించేలాగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడి మాణిక్య శంకరయ్య. ఉప సర్పంచ్ కొడప అనంతరావు. ఉపాధ్యాయులు సతీష్, వార్డ్ సభ్యులు దుర్గం స్నేహ, దుర్గం ప్రవీణ్ కుమార్,గుంటేటి నర్సయ్య, కార్యదర్శి ఉదయ్ కుమార్, కారోబార్ గుమ్మడి శంకర్,అంగన్వాడీ టీచర్స్ నిర్మల, లలిత,ఆశ వర్కర్స్ దుర్గం భాగ్యలక్ష్మి, గ్రామస్థులు దుర్గం వర్ష పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : సిరిసిల్ల**



విద్యార్థులు శ్రద్ధతో చదువు కోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్‌లో బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర నిలువ పదార్థాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల తో మాట్లాడాడు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

# విద్యార్థులకు టీ షర్ట్స్, బెల్టులు అందజేత

**వాస్తవం : ఇల్లంతకుంట**




ఇల్లంతకుంట మండలం రేపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ అధ్యక్షుడు రొండ్ల ప్రభాకర్ రెడ్డి టీషర్ట్స్, టాయ్, బెల్టులు అందజేశారు. సర్పంచ్ కాత మల్లేశం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ అధ్యక్షుడు రొండ్ల ప్రభాకర్ రెడ్డి తన మనుమరాలు నిషాని జన్మ దినం సందర్భంగా 24 మంది విద్యార్థులకు టీషర్ట్స్, టాయ్ బెల్టులు పెన్నులు, పెన్సిల్లు ఇదే పాఠశాలలో ఉన్న 10 మంది అంగన్వాడీ పిల్లలకు పలకలను ఆయన అందేశారు. ఈ సందర్భంగా రొండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటాలని, తమ పుట్టినరోజు వంటి సందర్భాలకు కచ్చితంగా ప్రతి ఒకరు ఒక మొక్క నాటాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణ కాలుష్య రహిత సమాజానికి పాటు పడాలాన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ అధ్యక్షుడు రొండ్ల ప్రభాకర్ రెడ్డి , సర్పంచ్ కాత మల్లేశంతో కలిసి పూల బంతులను చల్లి, మొక్కలు నాటారు. అక్కడికి వచ్చిన గ్రామస్తులకు బిపి , షుగర్ పరీక్షలు నిర్వహించి లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ తరపున ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్, ఉప సర్పంచ్ కోదాని మహేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్య దర్శి కె. సదానందరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ సభ్యులు కె. నారాయణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలుయం. స్రవంతి, రొండ్ల రాంరెడ్డి, రొండ్ల మల్లా రెడ్డి,కొంకటి ఆంజనేయులు పాల్గొన్నారు.

# కాటారం మండలంలో రీ-సర్వేకు శ్రీకారం

**ఆగస్టు 4 నుంచి 6 వరకు అవగాహన గ్రామసభలు**



**వాస్తవం : కాటారం**

కాటారం మండలంలోని ఎనిమిది గ్రామాల్లో నిర్వహించనున్న భూ రీ-సర్వే ప్రక్రియపై రైతుల్లో సందేహాలను నివృత్తి చేసి, అవగాహన కల్పించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు కాటారం జీపీ కార్యాలయంలో కాటారం, నల్లగుంటపల్లి గ్రామాలకు, 11:30 గంటలకు నస్తూర్‌పల్లి జీపీ కార్యాలయంలో నస్తూర్‌పల్లి గ్రామానికి సభలు నిర్వహించనున్నారు. అలాగే 5వ తేదీ ఉదయం 10 గంటలకు చిదినెపల్లి, 11:30 గంటలకు రెగులగూడెం జీపీల్లో ఆయా గ్రామాల ప్రజలతో సమావేశమవుతారు. 6వ తేదీ ఉదయం 10 గంటలకు ధర్మసాగర్ జీపీలో ధర్మసాగర్ గ్రామానికి, 11:30 గంటలకు జాదారావుపేట జీపీ కార్యాలయంలో జాదారావుపేట, రఘుపల్లి గ్రామాలకు గ్రామసభలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సదస్సుల్లో రెవెన్యూ, భూసర్వే శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని రీ-సర్వే విధానం, ప్రయోజనాలపై సమగ్ర సమాచారం అందిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల భూయజమానులు, రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై రీ-సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తల్లి పాలు బిడ్డకి శ్రేయస్కరం

**సర్పంచ్ సన్నిళ్ల కవిత**

**వాస్తవం : చిగురుమామిడి:**



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం గాగిరెడ్డిపల్లెలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ సన్నిళ్ల కవిత మాట్లాడుతు ప్రతి సంవత్సరం ప్రభుత్వం వైద్య ఆరోగ్య,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తారీఖు నుండి 7వ తారీఖు వరకు తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి శిశువుకు తల్లిపాలు అందించేలా తల్లులను ప్రోత్సహించాలన్నారు. తల్లిపాల ప్రయోజనాలు పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు పాలు శిశువుకు మొదటి టీకాలా పనిచేస్తాయని శిశువు రోగనిరోధక శక్తిని పెంచుతయాన్నారు. శిశువు ఎదుగుదల, మెదడు అభివృద్ధికి తోడ్ప డతాయని మొదటి 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ఉత్తమన్నారు. తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తల్ల బిడ్డ అనుబంధం బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు మంద శ్రీనివాస్,గట్టు మంజుల,మాజీ సర్పంచ్ సన్నిల్ల వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి సంపత్,ఎఎన్ఎం సరస్వతి,అంగన్వాడీ టీచర్ పద్మ,మహిళా సమాఖ్య సిఎలు రమ,లత,గ్రామస్తులు గట్టు సంపత్, శ్రీనివాస్,రవి,తిరుపతి,కొమురయ్య,గర్భిణీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే బోనాల పండుగ



**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆషాడ మాస బోనాల పండుగను అంగరంగ వైభవంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి వేషధారణలో విద్యార్థినిలు, పోతురాజు వేషధారణలో విద్యార్థులు బోనాల పండుగ నిర్వహించారు, ఉపాధ్యాయునిలు, వి ద్యార్థినిలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి , సమృద్ధిగా వర్షాలు కురవాలని, చేతినిండా పంటలు పండి ప్రజలందరు సుభిక్షంగా, ఆయు రారోగ్యాలతో ఉండాలని ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు చంద్రంపేట పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చక్కని విద్యాబుద్ధులు, సత్ప్రవర్తన నేర్చు కుంటారని, మంచి ఫలితాలను సాధిస్తారని , ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవిస్తారని భవిష్యవాణి పలికారు. ఈ వేడుకలలో స్థానిక కౌన్సిలర్ మొగిలి నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కైరి పద్మ, ఏఏపీసీ చైర్ పర్సన్ కంది సుజాత, ఉపాధ్యాయులు కొండికొప్పుల రవి, ముంజ రమ,ఓద్యారం మధుసూదని,అనిల్ కుమార్,మిరియం, త్రివేణి ,లత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాకారం

**డిఆర్వో వసంత కుమారి**

**వాస్తవం : భూపాలపల్లి**



యువత భాగస్వామ్యంతోనే “వికసిత్ భారత్ ఏ2047” లక్ష్యం సాకారమవుతుందని జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మై భారత్ ఆధ్వర్యంలో 2026-27 వార్షిక కార్యాచరణ ప్రణాళికపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలతో రూపొందించిన ప్రణాళిక ద్వారా జిల్లాలో యువజన సంఘాలను బలోపేతం చేయడంతో పాటు యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందిస్తామన్నారు. నషా ముక్త్ భారత్ నినాదంతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన, యూత్ క్లబ్ డిజిటల్ రిజిస్ట్రేషన్, నాయకత్వ శిక్షణ, 7 రోజుల జాతీయ క్యాంపులు, క్రీడా పోటీలు, స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, నైపుణ్యాభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకుని భాగస్వాములు కావాలని సూచించారు. సమావేశంలో జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్, జిల్లా యువజన క్రీడల అధికారి చిర్రా రఘు, డీఈఓ రాజేందర్, డీఎంహెచ్ఓ డా. మధుసూదన్ పాల్గొన్నారు.

# మత్స్యకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త

**మెదక్ జిల్లా ముదిరాజ్ యూత్ అధ్యక్షులు పురం రవి కుమార్**

**వాస్తవం : మనోహరాబాద్**



తెలంగాణలోని మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది.మంత్రి వాకిటి శ్రీహరి కృషితో మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ నిధులు మంజూరు చేసినట్లు సోమవారం మెదక్ జిల్లా ముదిరాజ్ యూత్ అధ్యక్షులు పురం రవి కుమార్ ముదిరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత చేప,రొయ్య పిల్లల పంపిణీ కోసం 2026-2027 సంవత్సరాలకు గాను రూ.116 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు.మత్స్యకారుల సంక్షేమం కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి వాకిటి శ్రీహరి లకు మత్స్యకార సహకార సంఘాల తరపున మెదక్ జిల్లా ముదిరాజ్ యూత్ అధ్యక్షులు పురం రవికుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే వాకిటి శ్రీహరి కృషితో నిధులు మంజూరు కావడం వాళ్ళ రాష్ట్రంలో ఉన్న లక్షలాది మందికిపైగా మత్స్యకారులకు ఉపాధి చేకూరుతుందని ముదిరాజ్ సంఘాలు,మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు..

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మధురానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుష్మ**

**వాస్తవం : జూబ్లీహిల్స్**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై సుష్మ తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైందని తెలిపారు. వివరాల్లోకెళ్తే 1 వ తారీకు ఆగస్టు 2026 తేదీన మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు, మైత్రివనం వద్ద మెట్రో పిల్లర్ నం. జ1455 సమీపంలోని బస్ స్టాప్ వద్ద సుమారు 55--60 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని పురుషుడి మృతదేహం గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు 108 అంబులెన్స్‌కి కాల్ చేశారు.అంబులెన్స్ వైద్యులు వృద్ధున్ని పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మధురానగర్ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గా కేసు నమోదు చేసుకొని గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించి భద్రపరిచారు. మరణించిన వృద్ధుడు సుమారు 55 నుంచి 60 సంవత్సరాలు ఉంటాడని మధురానగర్ ఎస్సై సుష్మ తెలిపారు.ఈ వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిసి ఉంటే, వెంటనే మధురా నగర్ పోలీస్ స్టేషన్‌ఫోన్ నెంబర్ 8712665188 కి సంప్రదించాలని ఎస్ఐ.సుష్మా తెలిపారు.

## మెరుగైన పట్టణ పాలనకు ఇండియా నేపాల్ పరస్పర సహకారం

**సాకేత రాజా మునిసిపల్లి**

**ఎన్ఐఆర్డిపిఆర్‌లో పట్టణ పాలనపై పది రోజుల శిక్షణా కార్యక్రమం**

**వాస్తవం : రాజేంద్రనగర్**



స్థానిక పాలన, పట్టణ గ్రామీణ అభివృద్ధి, సుస్థిర జీవనోపాధి కొరకు పరస్పరం సహకారం అందించడంతో ఇండియా నేపాల్ బంధం మరింత బలపడనుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ సాకేత రాజా మునిసిపల్లి తెలిపారు. సోమవారం రాజేంద్రనగర్ ఎన్ ఐ ఆర్ డి పి ఆర్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్) సంస్థ లో నేపాల్ అర్బన్ లోకల్ బాడీస్ ప్రతినిధుల కోసం అర్బన్ గవర్నెన్స్ పై పది రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ సెక్రటరీ రాజా మునిసిపల్లి మాట్లాడుతూ... భారతదేశం నేపాల్ శాంతి స్నేహ బంధానికి 1950 నాటి ఒప్పందం పునాది అన్నారు. బి బి ఐ ఎన్ (బంగ్లాదేశ్, భూటాన్, భారతదేశం, నేపాల్), సార్క్(సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఫర్ రీజినల్ కోఆపరేషన్) వంటి బహుళ పార్శ్వ ఫోరంల ద్వారా రెండు దేశాల మధ్య సంబంధం మరింత మెరుగుపడిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ప్రధాన లక్ష్యం భారత్ నేపాల్ మధ్య స్నేహపూర్వక వాతావరణం లో వ్యవసాయం, హార్టికల్చర్, స్థానిక పాలన మానవ వనరులను అభివృద్ధి పరచడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఐ ఆర్ డి పి ఆర్, సిపిజిఎస్ ప్రొఫెసర్ జ్యోతిస్ సత్యపాలన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజ, అడ్మిన్ కమ్యూనికేటెడ్ రిజిస్ట్రార్, డైరెక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ ప్రణబ్ కుమార్ ఘోష్ పలువురు అధికారులు, నేపాల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ వాట్సాప్ గ్రూపులో కులం పేరుతో దూషణ

## కేసు నమోదు

**వాస్తవం : మద్దూరు**



మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన ముస్త్యాల శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ వాట్సాప్ గ్రూపులో ఆయనను కులం పేరుతో దూషిస్తూ, అవమానకరంగా మరియు బెదిరింపు ధోరణిలో ఆడియో సందేశాలు పోస్టు చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ ఘటనలో చింతల సదానందంపై,అలాగే గ్రూప్ అడ్మిన్ పోతూగంటి రవీందర్ గౌడ్‌పై ఫిర్యాదు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.సంఘటనకు సంబంధించి హుస్నాబాద్ ఏసీపీ సదానందం,చేర్యాల సిఐ రమేష్ నాయక్,మద్దూరు ఎస్ఐ ఎండి ఆసిఫ్‌తో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

**మృతి చెందిన నెమలికొండ దేవరాజు కుటుంబాన్ని**

## పరామర్శించిన నాఫ్స్‌కాబ్ చైర్మన్



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన నెమలికొండ దేవరాజు అనారోగ్యంతో మృతి చెందడంతో, వారి కుటుంబ సభ్యులను నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల బి.ఆర్.ఎస్.అధ్యక్షులు వరస కృష్ణహరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దేవరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యవారికి మనోబలం కలగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బయ్యారంలో గ్రామసభ**

## అభివృద్ధి పనులపై గ్రామస్తుల వినతులు



**వాస్తవం : కాటారం**

కాటారం మండలం బయ్యారం గ్రామంలో సర్పంచ్ ఇనుగాల లింగయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి,మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సైడ్ డ్రైన్ నిర్మాణం, ఎస్సీ కాలనీలో కొత్త తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధి,పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పలు సమస్యలను గ్రామస్తులు సభ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ఇనుగాల లింగయ్య తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు సాగే మహేష్, పసుల సురేందర్, గుంటి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, జాగిరి మల్లయ్య గౌడ్, బెల్లంకొండ మల్లక్క, గ్రామస్తులు ఇనుగాల వీరయ్య, బొల్లి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**తల్లిపాలు బిడ్డకు అమృతం**

## కిష్టంపేటలో తల్లిపాల వారోత్సవాలు




**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో సోమవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ టి శంకరమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శంకరమ్మ మాట్లాడుతూ... తల్లులు గర్భిణీగా ఉన్నప్పటినుండి ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, బిడ్డ పుట్టిన వెంటనే మొదటి ముర్రుపాలలో బిడ్డకు జీవితానికి సరిపడా వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందని,అలాంటి పాలు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయకుండా పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని,తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కిష్టంపేట సర్పంచ్ మొకనపల్లి దేవరాజు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రజిత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు పుష్పలత, తల్లులు, గర్భిణీలు, బాలింతలకు పాల్గొన్నారు.

### జైపూర్ ఇంచార్జ్ ఎంపీడీవోగా
# బాధ్యతలు స్వీకరించిన శ్రీపతి బాపు రావు

**వాస్తవం : జైపూర్**

జైపూర్ మండల ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏంపిడిఓగా శ్రీపతి బాపు రావు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వేగంగా అందేలా సిబ్బందితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను తహశీల్దార్ వనజ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సంతోష్, ఎంపీవో/ఏపీవో బాలయ్య, మిషన్ భగీరథ/ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ మల్లయ్య ఘనంగా శాలువాతో సత్కరించి, పూలబోకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



# దేవులవాడ,చెన్నూరు పంప్ హౌస్‌లలో సింగరేణి డైరెక్టర్

**ఎం. తిరుమల రావు క్షేత్రస్థాయి పర్యటన**

**వాస్తవం : జైపూర్**

సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం)ఎం. తిరుమల రావు దేవులవాడ మరియు చెన్నూరులోని 2 టీఎంసీ పంప్ హౌస్‌లను సోమవారం రోజున సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ఆయనతో పాటు జీఎం (ఇ & ఎం) డబ్ల్యూఎస్ & ఎనర్జీ మేనేజ్‌మెంట్ కొండారెడ్డి శ్రీనివాసులు, ప్లాంట్ ఈడీ సీహెచ్ చిరంజీవి, డివైఎస్ఈ (సోలార్) సందీప్ తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.దేవులవాడ మరియు చెన్నూరు 2 టీఎంసీ పంప్ హౌస్‌లలో ఏర్పాటు చేస్తున్న 500 కేవీపీ రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ల ఇన్‌స్టాలేషన్, కమిషనింగ్ పనులను డైరెక్టర్ తిరుమల రావు పరిశీలించారు. ఆగస్టు 25, 2026 నాటికి ఈ సోలార్ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. పునరుత్పాదక ఇంధన వనరులను సమీక్షించడంతో పాటు, రెండు ప్రాంతాల్లోని పంపింగ్ మౌలిక సదుపాయాలను ఆయన తనిఖీ చేశారు. పంప్ హౌస్‌లలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విధానాలను పరిశీలించి,ఎటువంటి అంతరాయం లేకుండా 24 గంటలూ పంపింగ్ సాగేలా పరికరాలను ఎల్లప్పుడూ అత్యుత్తమ స్థితిలో ఉంచాలని ఇంజనీరింగ్ బృందాలకు స్పష్టమైన సూచనలు చేశారు.



# దాతల సహకారం మరువలేనిది

**సర్పంచ్ పాశం విష్ణువర్ధన్**

**వాస్తవం : అడ్డగూడూరు**

పాఠశాల అభివృద్ధి కోసం దాతల సహకారం మరువలేనిదని కోటమర్తి సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ అన్నారు. సోమ వారం మండల పరిధిలోని కోటమర్తి ప్రాథమిక పాఠశాలలో గ్రామంలోని దాతల సహ కారంతో విద్యావాలంటీర్‌కు ప్రతి నెల వేతనం అందజేస్తున్నమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని కొని యాడారు. పూర్వ విద్యార్థులు, దాతలు ఇంకా ముందుకు వచ్చి సహకరించినట్లయితే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయులు సంసిద్ధంగా ఉన్నారని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



# పొద్దటూరులో రజక సంఘ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**నూతన బాధ్యులకు మాజీ వార్డు సభ్యుడు చాకలి రాములు సన్మానం**

**వాస్తవం : చేవెళ్ల**

పొద్దటూరు గ్రామంలో రజక సంఘ నూతన గ్రామ కమిటీని ఎన్నుకుని బాధ్యతలు అప్పగించారు.గ్రామంలోని రజక సంఘ పెద్దలు చాకలి యాదయ్య,చాకలి జంగయ్య,చాకలి అనంతయ్య,చాకలి బాబు, మాజీ వార్డు సభ్యులు చాకలి రాములు,చాకలి వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలి యజేశారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా సీహెచ్. మహేం దర్, ఉపాధ్య క్షులుగా సీహెచ్.లక్ష్మణ్, సీహెచ్.రమేష్,ప్రధాన కార్యదర్శిగా సీహెచ్. వెంకటేశం,కార్యదర్శిగా సి. వెంకటేష్, కోశాధికారిగా సీహెచ్. చిన్న మహేందర్ ఎన్నికయ్యారు. మహిళా విభాగం అధ్యక్షురాలిగా శిరీ ష,ఉపాధ్యక్షురాలిగా లావణ్య, యువజన విభాగం అధ్యక్షుడిగా నరేష్, ఉ పాధ్యక్షులుగా శ్రీకాంత్,మల్లేశ్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూత న కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, మహిళలు, యువత భాగస్వామ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ బాధ్యతాయుతంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.మాజీ వార్డు సభ్యుడు చాకలి రాములు మాట్లాడుతూ రజక సంఘ సభ్యులంతా ఐక్యంగా ముందుకు సాగితేనే సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా సంఘ ప్రయోజనాల కోసం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.గతంలో సంఘ స్థలం ఏర్పాటు, చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలు సభ్యుల సహకారంతో విజయవంతంగా పూర్తయ్యాయని గుర్తు చేసిన ఆయన, అదే స్ఫూర్తితో నూతన కమిటీ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు.మహిళలు, యువత సంఘ కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొని సంఘ ఐక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మాజీ వార్డు సభ్యులు చాకలి రాములు,చాకలి వెంకటేశ్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సీహెచ్.మహేందర్‌తో పాటు ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, కోశాధికారి, మహిళా,యువజన విభాగం ప్రతినిధులు మరియు కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చాకలి అనంతయ్య,చాకలి బాబు,సీహెచ్. నర్సింహా,సీహెచ్. పాండు,చాకలి జంగయ్య,రాజు,అంజయ్య,యాదగిరి,కుమార్,శ్రీకాంత్, ప్రసాద్,శివకుమార్,శివ తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో మాజీ వార్డు సభ్యుడు చాకలి రాములు కీలక పాత్ర పోషించారని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. నూతన కమిటీ ఏర్పాటుకు ఆయన అందించిన సహకారం, సభ్యులను ఐక్యంగా నడిపించిన తీరు అభినందనీయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా ఆయన మార్గదర్శకత్వంలో సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.



# మొక్కల పంపిణీ



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫెరోజ్ పాషా ఆధ్వర్యంలో గ్రామంలో పచ్చదనం పెంపొందించాలనే లక్ష్యంతో సోమవారం మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి ముందు ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించి పచ్చని గ్రామ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ నవీన్,వార్డ్ సభ్యులు ఊరడి రమేష్,గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక,సిఏ బాబు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# అడ్మిషన్లకు ఆఖరి అవకాశం

**ఆగస్టు 6 నుండి 11 వరకు రిజిస్ట్రేషన్**

**సద్వినియోగం చేసుకోవాలని కోరిన ప్రిన్సిపల్ ప్రొఫెసర్**

**విజయగిరి బిక్షపతి**

**వాస్తవం : హుస్నాబాద్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం ఆఖరి అవకాశంగా దోస్త్ ద్వారా ఇం టర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థుల కోసం స్పెషల్ ఫేజ్ ద్వారా అవకాశం కల్పించబడిందని హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బి క్షపతి తెలిపారు. కాబట్టి విద్యార్థులు ఆగస్టు 6 నుండి 11 వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని అడ్మిషన్ పొందాలన్నారు. శాత వాహన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా నడుస్తున్న ప్ర భుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఏ స్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీ ఏ సి బి సి ఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ని బంధనల ప్రకారం పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ మరియు స్కాలర్ షిప్ సౌకర్యం ఉందన్నారు. ఇప్పటికే వేరే కాలేజీలో చేరిన వారికి మార్చుకునే అవకాశం లేదన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆధార్ కార్డుకు లింకు అయిన మొబైల్ నెంబర్ ద్వారా అధికారిక వెబ్ సైట్ dost.cgg.gov.in ను సందర్శించి ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. వెబ్ ఆప్షన్ లలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ హుస్నాబాద్ అని మాత్రమే ఎంచుకోవాలని కోరారు. విద్యార్థులకు సందేహాలు తలెత్తితే హుస్నాబాద్ మినీ స్టేడియం ప్రక్కన ఉన్న డిగ్రీ కళాశాల ప్రాంగణంలో స్వయంగా సంప్రదించాలని చెప్పారు.

### దిశ రిపోర్టర్‌పై
## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**వాస్తవం : మద్దూరు:** మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా అధికారిణిని పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తూ మానసికంగా వేధించాడనే ఫిర్యాదు మేరకు మద్దూరు, దూల్మిట్ట మండలాల దిశ రిపోర్టర్ జగ్గం అనిల్‌పై మద్దూరు పోలీసులు ఎస్సీ,ఎస్టీ,అత్యాచార నిరోధక చట్టంతో పాటు ఇతర సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధిత మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో, పలుమార్లు తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపించినట్లు సమాచారం. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ అనంతరం ఎస్సీ, ఎస్టీ సెక్షన్ల కింద కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు ఎస్ఐ ఎండి ఆసిఫ్ తెలిపారు.

## ఇతరులకు నీతులు...

# తమకొచ్చేసరికి మౌనమా?

**బోడుప్పల్ సర్కిల్ రాజీవ్‌నగర్ గౌతమ్ నగర్‌లో ప్రభుత్వ భూములపై ఆక్రమణలపై సమగ్ర విచారణకు డిమాండ్**

**విలేకరికి సంబంధించిన నిర్మాణాలపైనా తనిఖీలు చేయాలని స్థానికుల విజ్ఞప్తి**

**'అందరికీ ఒకే న్యాయం' వర్తింపజేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి**

**మేడిపల్లి : వాస్తవం**





బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని రాజీవ్ నగర్,గౌతమ్ నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై ఇటీవల కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఈ అంశంపై కొత్త చర్చ మొదలైంది.ఇతరుల ఆక్రమణలను వేలెత్తి చూపుతూ వార్తలు ప్రచురిస్తున్న ఒక రిపోర్టర్‌కు సంబంధించిన నిర్మాణాలపైనా ఇప్పుడు స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం,ప్రభుత్వ భూమిగా భావిస్తున్న ప్రాంతంలో సదరు రిపోర్టర్‌కు సంబంధించిన ఒక నివాస గృహంతో పాటు బహుళ అంతస్తుల భవనం నిర్మాణం కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు.ఈ నిర్మాణాలకు మున్సిపల్ లేదా రెవెన్యూ శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలని వారు కోరుతున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను వెల్లడించాలని,ఇతరులపై అమలు చేసే నిబంధనలనే అందరికీ సమానంగా వర్తింపజేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమినిఆక్రమించినా, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినా,వారి హోదా లేదా వృత్తితో సంబంధం లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఇతరులపై వచ్చిన ఆరోపణలపై స్పందించినట్లుగానే,ఈ నిర్మాణాలపై వచ్చిన ఆరోపణలను కూడా అధికారులు నిష్పాక్షికంగా విచారించి నివేదికను బహిర్గతం చేయాలని కోరుతున్నారు.

# చిట్టీల పేరుతో భారీ మోసం

**వాస్తవం: రాజేంద్రనగర్**



చిట్టీల పేరుతో దాదాపు 5 కోట్ల వరకు జరిగిన భారీ మోసం వెలుగులోకి వచ్చింది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి బుద్వేల్ గ్రీన్ సిటీ కాలనీలో ఉంటున్న అశోక్ దంపతులు చిట్టీల పేరుతో మోసం చేసి పరారయ్యారు. మొదట్లో చాలా నమ్మకంగా చిట్టీల వ్యాపారం నిర్వహించి అందరి నమ్మకాన్ని గెలుచుకున్నారు. గత కొంతకాలంగా చిట్టీల కాల పరిమితి ముగిసినా బాధితులకు డబ్బులు ఇవ్వడంలో జాప్యం చేస్తుండడంతో అనుమానం కలిగింది. చెక్కులు ఇచ్చినా అవి చెల్లకపోవడంతో బాధితులు అనుమానం రెట్టింపు అయింది. అయితే ఆదివారం రాత్రి ఎవరికి చెప్పకుండా దంపతులు ఇంటికి తాళం వేసి పరారయ్యారు. బాధితులలో రోజు కూలి నాలి చేసుకునే వారు కూడా ఉండడం ఆందోళనకర విషయం.విషయం తెలుసుకున్న బాధితులు అశోక్ ఇంటి ముందు ఆందోళన చేపట్టారు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు మోసానికి పాల్పడ్డ దంపతుల కొరకు గాలింపు చేపట్టారు.

# అక్రమ ఇసుక రవాణాపై మద్దూరు పోలీసుల దాడి

**రెండు వాహనాలు స్వాధీనం**

**వాస్తవం : మద్దూరు**

మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణాపై పోలీసులు దాడి నిర్వహించి రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు సోమవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గాగిళ్ళపూర్--లింగాపూర్ గ్రామాల మధ్య ఉన్న మోహితుమ్మెద వాగు నుంచి ప్రభుత్వ అనుమ తులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకం జరుగుతున్నట్లు గుర్తించారు.వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించగా,అశోక్ లేలాండ్ వాహనం,జాన్ డియర్ ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు నిర్ధారించి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి గాగిళ్ళపూర్ గ్రామానికి చెందిన నారపల్లి రాజు, బోయిని సిద్దులుగా గుర్తించారు. వారిపై అక్రమ ఇసుక తవ్వకం,రవాణాకు సంబంధించి కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు మద్దూరు ఎస్ఐ ఎండి అసిఫ్ తెలిపారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను
వాస్తవం




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# కమలం కంచుకోటకు బీటలు?

## బీజేపీకి ప్రశాంత్ కిశోర్ షాక్





- ఇటీవలే మోడీ సర్కార్ మెడలు వంచిన కాక్రోచ్‌లు
- ఉత్తరాదిన మొదలైన వ్యతిరేకత
- దక్షిణాదిన బీజేపీ బలం అంతంతే
- నియంతృత్వ పోకడలపై ప్రమాద ఘంటికలు మోగినట్లేనా?
- బీజేపీ కూటమి సర్కార్ ఆత్మ పరిశీలన చేసుకునేనా?



### కె.ఆర్ ఉన్నమాట

**బీహార్‌లోని** బీజేపీ కంచుకోట అయిన బంకీపూర్ ఉపఎన్నిక కౌంటింగ్‌లో జన్ సూరజ్ పార్టీ (జేఎస్పీ) వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ బీజేపీకి గట్టి షాక్ ఇచ్చారు. ఏప్రిల్‌లో రాజ్యసభకు ఎన్నికైన తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజీనామా చేయడంతో బంకీపూర్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే 1995 నుంచి బీజేపీ కంచుకోటగా ఉన్న బంకీపూర్ నియోజక వర్గం ఉప ఎన్నికలో తొలిసారి పోటీ చేసి విజయ ఢంకా మోగించారు. ఒక అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికకు అంత ప్రాధాన్యత ఉందా? ఒక్క ఎమ్మెల్యే సీటు కోల్పోయినంత మాత్రాన బీజేపీ పార్టీకి వచ్చిన నష్టం ఏంటనే ప్రశ్నలు రావచ్చు. అయితే ఈ ఉప ఎన్నిక దేశ రాజకీయాల్లో కీలక మలుపు కానున్నదనే సంకేతాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. వాస్తవానికి ఏకచ్ఛత్రాధిపత్యంగా కొనసాగుతున్న మోడీ సర్కార్‌కు ఇటీవల ఎదురుదెబ్బలు మొదలయ్యాయి.సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న మోడీ సర్కార్‌ను ప్రతిపక్ష పార్టీలు పెద్దగా ఇరుకున పెట్టిన సందర్భాలు తక్కువే.పైగా ప్రతిపక్షాలపైనే అధికార పక్షం ఎదురుదాడి చేయడం ఇన్నాళ్ళూ చూశాం.వివిధ రాష్ట్రాల్లో బలంగా ఉన్న ప్రతిపక్ష నేతలను,పార్టీలను కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి తమ దారిలోకి తెచ్చుకోవడమే కాక ప్రాంతీయ పార్టీల్లో చీలికలు తీసుకొచ్చి తమని ప్రశ్నించేవారే ఉండొద్దు అనే తరహా పాలన మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చింది. కొంత నియంతృత్వ పాలననే కొనసాగించిందనే చెప్పక తప్పదు.ప్రశ్నించిన వారి మీద సామదాన భేద దండోపాయాలను ఉపయోగించి తమ తోవలోకి తెచ్చుకోవడంలో బీజేపీ మునుపెన్నడూ చూడని రాజకీయ చిత్రాన్ని దేశ ప్రజలకు చూపెట్టింది. కేంద్ర దర్యాప్తు సంస్థలతో కొందరిని కట్టడి చేయడం,ఇంకొందరిని దేశద్రోహులుగా ముద్రించి వారిపై సామాజిక మాధ్యమాల్లో తీవ్రమైన వ్యతిరేక ప్రచారం చేపట్టడంతోపాటు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి పార్టీల్లో చీలికలు తీసుకువచ్చి తనకు ఎదురేలేదన్న నియంతృత్వ రాజకీయాలకు బీజేపీ పదును పెట్టడం ప్రమాదకర సంకేతమే. అయినా సమర్థవంతమైన,బలమైన నాయకుడు ప్రతిపక్ష పార్టీలకు నాయకత్వం వహించే పరిస్థితి లేకపోవడం కూడా మోడీ సర్కార్ తను ఆడిందే ఆటలా సాగడానికి ఒక కారణమైంది.అయితే బయటికి మోడీ ప్రభుత్వం అత్యంత ధృఢమైన సర్కార్‌గా కన్పిస్తున్నా లోలోపల వ్యతిరేకత ఉప్పెనలా ఉందనే అభిప్రాయం ఉన్నా ఏనాడు నరేంద్రమోడీ సర్కార్‌కు షాక్ తగలలేదు. కొన్ని సంవత్సరాల క్రితం రైతుల ధర్నాలు,పోరాటాల మూలంగా నాడు చేసిన రైతు వ్యతిరేక చట్టాల విషయంలో మొదటిసారిగా ప్రధాని మోడీ ప్రభుత్వం తన నిర్ణయాలని వెనక్కి తీసుకోవడం తప్ప ఇంకే విషయంలో వెనకడుగు వేయలేదు.ఇక ఇటీవల నీట్ పరీక్షల నిర్వహణలో లోపాలు, ప్రశ్నాపత్రాల లీకులు, ఉపాధి అవకాశాలపై అనిశ్చితి వంటి విషయాలమీద ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన నిరంతర నిరసన ఉద్యమానికి అన్ని వర్గాల నుంచి వచ్చిన దక్కిన మద్దతు మోడీ ప్రభుత్వం మెడలు వంగేలా చేయడం చూశాం. కొత్తగా ఏర్పడిన ఒక కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమం యావత్ బీజేపీ కూటమి పార్టీలకు, ప్రధానిగా నరేంద్ర మోడీకి ప్రమాద ఘంటికలను మోగించిందనే చెప్పవచ్చు.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమం ఒకరకంగా మోడీ సర్కార్‌కి ముచ్చెమటలనే పట్టించింది.బయటకి అత్యంత శక్తిమంతంగా కన్పిస్తున్న మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై లోలోపల వ్యతిరేకత ఇంతలా సలసలా మసులుతోందా? అనేది బయటపడినట్లయింది.అయితే కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమాన్ని బీజేపీ లేదా దాని అనుకూల మీడియాలు ఎంత తేలిగ్గా తీసిపారేసినా ఒక ప్రమాద సంకేతాన్ని మాత్రం చూపెట్టడాన్ని అంగీకరించాల్సిందే. ఆ ప్రమాద సంకేత కొనసాగింపే నేడు ప్రశాంత్ కిశోర్ గెలుపు అన్నది గమనించాలి. వాస్తవానికి దక్షిణాది కన్నా ఉత్తరాదిలోనే కమలం పార్టీకి బలం బాగా ఉంది. అలాంటి ఉత్తరాదిలో తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో పైగా తమకు కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో జరిగిన ఓ చిన్న ఉప ఎన్నికలో బీజేపీ ఓడిపోవడం అనేది ఉత్తరాదిలో జెన్‌జీ ఉద్యమ ప్రభావంతో పాటు,ప్రజల్లో కమలం పార్టీపై వ్యతిరేకత ఎంతలా ఉందో స్పష్టత ఇస్తోంది.అయితే ఈ ఉప ఎన్నిక ఓటమిని కూడా బీజేపీ పార్టీ దాని అనుకూల మీడియాలు తేలిగ్గా తీసివేయవచ్చు.పైగా మోడీ సర్కార్ వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా ఇంకా కమలం పార్టీ అనుకూల మీడియాలు మభ్యపెట్టవచ్చు.ఏం పర్వాలేదు..మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బలంగా ఉందని..వచ్చే ఎన్నికల్లో కూడా కూటమిదే హవా అనే కృత్రిమ ఊపును కూడా తీసుకురావచ్చు.అయితే ఎంత భజన చేసినా,ఊపు తీసుకొచ్చినా మీడియాలు జనాల అభిప్రాయాలను పూర్తిగా మార్చగలవా? అనే ప్రశ్నకు ఎవరైనా ఔనని అంటే అంతకన్నా మూర్కత్వం ఉండదు.బీజేపీ కూటమికి బలం ఉత్తరాదినే ఎక్కువగా ఉంది. అలాంటిది జెన్‌జీ ఉద్యమ ప్రభావం ఉత్తరాది రాష్ట్రాల్లో ఘననీయంగా ఉన్నట్లు కన్పిస్తోంది. ఈ జెన్‌జీ ఉద్యమానికి రైతు ఉద్యమాలు జతకట్టే పరిస్థితులు గోచరిస్తున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల నాటికి ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ వ్యతిరేక శక్తుల ప్రభావం ఫలితాలపై గట్టిగా పడే అవకాశం ఉన్నట్లుగా రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.అదే జరిగితే మళ్ళీ కమల వికాసం జరిగే పనికాదంటున్నారు. దక్షిణాదిలో బీజేపీ బలం పెద్దగా లేదు.ఆంధ్రప్రదేశ్‌లో బలంగా ఉన్న మూడు ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, జనసేనలు బీజేపీకి ప్రత్యక్షంగా మద్దతు ఇస్తూ కూటమిలో భాగస్వామ్యులుగా ఉండగా జగన్ నేతృత్వంలోని వైసీపీ బీజేపీ అనుకూల రాజకీయాలనే వివిధ పరిస్థితుల నేపథ్యంలో నడుపుతోందంటున్నారు.అయితే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్‌పైన ఏపీలో తీవ్ర వ్యతిరేకత ఉందనేది క్షేత్రస్థాయిలో ఉంది. గడిచిన ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ఏర్పాటులో ఏపీ కీలక పాత్ర పోషించిన సంగతి తెల్సిందే.అలాంటి ఏపీలో ఇప్పుడు కూటమి వ్యతిరేక పరిస్థితులు బలంగా ఉండటం గమనార్హం. వచ్చే ఎన్నికల్లో బీజేపీ కూటమికి ఏపీ నుంచి గత స్థాయి మద్దతు దక్కడం అనుమానమే. అదేవిధంగా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నేతలు ఎన్ని ప్రకటనలు ఇచ్చినా ఆ అవకాశమే లేదు.ఎందుకంటే తెలంగాణలో బీజేపీ అనుకూల పరిస్థితులు ఏ కోశాన అగుపించడం లేదు.పైగా గత ఎన్నికల్లో వచ్చిన ఎంపీల సంఖ్యలోనే భారీ కోత పడినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమే..బీజేపీ కానేకాదన్నది కఠోర వాస్తవమే. అలాంటప్పుడు తెలంగాణ మీద బీజేపీ అధిష్టానం ఆశలు పెట్టుకున్నా ప్రయోజనం శూన్యమే.ఇక తమిళనాడులో బీజేపీకి అవకాశమే లేదన్నది తెల్సిందే.కేరళలో కూడా అదే పరిస్థితి.ఇక కర్నాటకలో మాత్రం ఎంతో కొంత ఆశ ఉంది.డీకే శివకుమార్ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ కర్నాటకలో తన పట్టును మళ్ళీ నిలబెట్టుకుంటుందా? లేక కమలానికి మళ్ళీ అవకాశం ఇస్తుందా ? అనేది ఆసక్తికరమే.ఏది ఏమైనా దక్షిణాదిలో బీజేపీకి అనుకూల పరిస్థితులు పెద్దగా లేవన్నది ఉన్న వాస్తవ పరిస్థితి.ఒకవైపు ఉత్తరాదిలో తన బలం ఘననీయంగా కోల్పోయి, దక్షిణాదిలో పరిస్థితి ఆశాజనకంగా లేకపోతే అది ఖచ్చితంగా మరోమారు కమల వికాసం అంత తేలికైన వ్యవహారమేమీ కాదని నిరూపించే పరిస్థితి. అయితే ప్రతిపక్షాల అనైక్యత, ప్రతిపక్ష పార్టీల కూటమికి నేతృత్వం వహించే రాజకీయ నేత లేకపోవడం మోడీ సర్కార్‌కి వరంగా మారింది.బీజేపీకి గట్టి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి ఉండే పరిస్థితుల్లో ముందు కాంగ్రెస్ పార్టీ బలపడాల్సిన అవసరం ఉంది.అప్పుడు మాత్రమే మిగతా పార్టీలను ఒక గొడుగు కింద తీసుకొచ్చి వాటికి దిశానిర్దేశం చేయడం జరుగుతుంది.ముఖ్యంగా బీజేపీని ఢీకొట్టగలిగే సత్తా ప్రతిపక్ష కూటమికి ఉందనే సంకేతాలను జనాల్లో బలంగా తీసుకుపోవాలి.అదేవిధంగా ప్రతిపక్ష కూటమిలోని పార్టీలకు ఈసారి ప్రతిపక్ష కూటమిలో ఉంటే అధికారం సాధ్యమే అనే విశ్వాసాన్ని కాంగ్రెస్ పార్టీ కల్పించగలగాలి. ఇదే ముఖ్యమైన అంశం.అయితే కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆరోగ్యం సహకరించకపోవడంతోపాటు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నాయకత్వం పార్టీకి ఊపుతీసుకొచ్చేది కానేకాదు.ఇక అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వం మీద ఇప్పటికీ అనేక సందేహాలు ఉన్నాయి.మోడీకి ప్రత్యామ్నాయంగా రాహుల్ గాంధీని ప్రజలు,పార్టీలు అంగీకరించే పరిస్థితి మీద ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోగలిగి, అన్ని ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపైనకు తీసుకొచ్చి,జెన్‌జీని ఒడిసిపట్టుకోగలిగితే మోడీ సర్కార్‌ని ఢీకొట్టడం కుదిరేపనేనని విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది.అయితే ఇన్ని రోజులు ప్రతిపక్ష కూటమిలో అనైతికతే బీజేపీ బలం అయింది.గడిచిన పశ్చిమ బెంగాల్ ఎన్నికల తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, మహారాష్ట్రలో ఏర్పడిన ఫిరాయింపుల పర్వంతో పాటు ఇతర అనేక అంశాలు ప్రతిపక్ష పార్టీల్లో ఐక్యమత్యం తప్పనిసరి అనే గుణపాఠాన్ని నేర్పుతున్నాయి. మోడీ ఓ శక్తి అని ఇన్నాళ్ళు భయపడిన ప్రతిపక్ష పార్టీలకు జెన్‌జీ ఉద్యమం ఒక స్ఫూర్తిగా నిలవగా.మోడీ అజేయ శక్తి ఏం కాదు.. కూటమి సర్కార్‌ని ఎన్నికల్లో మట్టికరిపించొచ్చనే సంకేతాన్ని ఇప్పుడు బీహార్‌లో ప్రశాంత్ కిశోర్ చేపి చూపించారు.గత నెలరోజులుగా దేశంలో చోటు చేసుకున్న ఈ పరిణామాలను రాజకీయ పార్టీలు తప్పక విశ్లేషించుకోక తప్పదు. ఇటీవలి కాలంలో యువత ఉద్యమాల స్వరూపం కూడా మారింది. ఒకప్పుడు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మాత్రమే ఉద్యమాలు జరిగేవి. ఇప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా స్వయంగా యువత అభిప్రాయాలను వ్యక్తం చేస్తోంది. సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతున్న ఈ కాలంలో ప్రభుత్వ నిర్ణయాలు, పోలీసు చర్యలు, న్యాయపరమైన పరిణామాలు క్షణాల్లో దేశవ్యాప్తంగా చర్చకు వస్తున్నాయి. ఈ కొత్త వాస్తవాన్ని ఏ ప్రభుత్వం కూడా విస్మరించలేదు. చర్చలకు బదులుగా అనుమానంతో స్పందిస్తే అసంతృప్తి మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది.ఈ మొత్తం పరిణామం నుంచి ఒక స్పష్టమైన సందేశం వెలువడుతోంది. నేటి యువతకు అధికార భాష కంటే జవాబుదారీతనం ముఖ్యమైంది; ప్రచారం కంటే పారదర్శకత ముఖ్యమైంది. హామీల కంటే ఫలితాలు ముఖ్యమయ్యాయి. విద్య, ఉపాధి, పరీక్షల విశ్వసనీయత, సమాన అవకాశాలు, అవినీతి నియంత్రణ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకుంటేనే యువత విశ్వాసాన్ని తిరిగి పొందగలదు. విమర్శలను శత్రుత్వంగా కాకుండా ప్రజాస్వామ్య స్పందనగా స్వీకరించినప్పుడే పరిపాలన బలపడుతుంది. చరిత్ర చెబుతున్న ఒక గొప్ప పాఠం ఏమిటంటే- ప్రజల ప్రశ్నలను తాత్కాలికంగా అణచివేయడం సాధ్యమవచ్చు, కానీ వాటిని శాశ్వతంగా మూయించడం సాధ్యం కాదు. ముఖ్యంగా చదువుకున్న, సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించే నేటి యువతతో ప్రభుత్వాల సంబంధం భయపెట్టడం పై కాకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా, పారదర్శకతతో వ్యవహారించాలి, ఇప్పటికే ప్రజలు విశ్వాసం కోల్పోయిన కేంద్ర ప్రభుత్వం మరింత ఆత్మవిమర్శతో నిజాయితీగా రాజ్యాంగ నియమాలకు, పౌర హక్కులకు విలువ ఇస్తూ. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారానికి నిజమైన బలం ప్రతిపక్షాన్ని బలహీనపరచడంలో కాదు; విమర్శలను వినగల ధైర్యంలో, తప్పులను సరిదిద్దుకునే సంస్కృతిలో, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే పరిపాలనలో ఉంటుంది అనే విషయాన్ని గ్రహించటం మంచిది. ఈ పరిణామాలను ప్రతిపక్ష పార్టీలు కూడా గ్రహించాలి. తమ పార్టీల నిర్మాణం నుంచి మూస రాజకీయాలకు స్వస్తి పలకాలి. హంగులు, ఆర్భాటాలు, జిందాబాద్‌లు,పూల బొకేలు,శాలువాలు, కటౌట్లు,కాన్వాయ్‌లు,కోటరీలతో రాజకీయాలు చేస్తాం అంటే ఇక కుదిరే పరిస్థితి కన్పించడం లేదు.నేడు కావాల్సింది మూస రాజకీయం కాదు..దేశంలోని యువతకు భరోసా ఇవ్వడంతోపాటు ప్రజాస్వామ్యాన్ని అణచివేసే కార్యక్రమాలకు స్వస్తిపలకాల్సిన తరుణం ఇదే. ఎందుకంటే న్యూటన్ మూడో గమన సూత్రం చెప్పినట్లు చర్యకు ప్రతి చర్య ఉంటుందని, ఎంత అణచివేస్తే అంత ఉద్యమాలు ఎగసిపడతాయని అర్థం చేసుకోవాలి.భారత దేశం అంటేనే గొప్ప ప్రజాస్వామ్య దేశం అనే ప్రపంచ ఖ్యాతిని అట్లనే చెక్కుచెదరకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రజా అభిప్రాయాన్ని ఎన్నటికీ మీడియా మార్చలేదు..మన గుంతలను కూడా గొప్ప పూలపాన్పులుగా చూపెట్టగలిగే అనుకూల మీడియా భజనల్లో ఉంటామంటే అవి కేవలం భ్రమలుగానే మిగిలిపోతాయే తప్ప గెలుపు తీరాలకు చేర్చలేవు.ఇప్పుడు జెన్‌జీ ఉద్యమానికి వ్యతిరేకంగా మోడీ అనుకూల మీడియాలు ఎంత వ్యతిరేక ప్రచారం కల్పించినా చివరికి నిలిచిందెవరో? నిరూపితమైన సత్యమేంటో తేలిపోయింది కదా? ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ గెలుపు కూడా దేశ నాయకత్వం పైన ఏదో అసంతృత్తి జనాల్లో ఉందనే సంకేతాలను ఇస్తోంది.ఈ సంకేతాలు రానున్న రాజకీయాల్లో కీలక మలుపునకు నాంది పలుకుతాయా అనే చర్చ నేటి నుంచి ఊపందుకుంటుంది.

....................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**

# బంకీపూర్‌లో బీజేపీని మట్టికరిపించిన ప్రశాంత్ కిషోర్

## జన్ సూరాజ్‌కు తొలి ఎన్నికల విజయం



**పాట్నా:** బీహార్‌లో కీలకమైన బంకీపూర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ ఘన విజయం సాధించారు. కంచుకోటలో బీజేపీని మట్టికరిపించారు. తొలిసారి ఎన్నికల్లో గెలిచి చరిత్ర సృష్టించారు. అలాగే ఆయన పార్టీకి తొలి ఎన్నికల విజయాన్ని సొంతం చేశారు. సోమవారం జరిగిన కౌంటింగ్‌లో ప్రశాంత్ కిషోర్ 63,203 ఓట్లు సాధించారు. 44,250 ఓట్లు పొందిన బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాను 18,953 ఓట్ల తేడాతో ఓడించారు. ఆర్జేడీ అభ్యర్థి రేఖా గుప్తా 14,085 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు. కాగా, తొలి ఎన్నికల పోటీలో గెలిచిన తర్వాత ప్రశాంత్ కిషోర్ మీడియాతో మాట్లాడారు. బంకీపూర్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన తక్షణ ప్రాధాన్యత అని తెలి పారు. ‘ఈ విజయం తర్వాత మా మొదటి ప్రాధాన్యత బంకీపూర్ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని, మాకు అందించిన ఆశీర్వాదాలను గౌరవించడం. బంకీపూర్ అభివృద్ధికి సాధ్యమైనంత కృషి చేస్తాం. రాబోయే రెండు మూడు నెలల్లోనే ఆ మార్పు లు మీకు కనిపిస్తాయి’ అని అన్నారు. మరోవైపు అతిగా ఆశలు పెట్టుకోవద్దని బంకీపూర్ నియోజకవర్గం ప్రజలకు ప్రశాంత్ కిషోర్ సూచిం చారు. ఎమ్మెల్యేగా తన ఎన్నిక బంకీపూర్‌ను ‘రాత్రికి రాత్రే బెంగళూరుగా’ మార్చదని అన్నారు. అయితే రాబోయే కొద్ది నెలల్లోనే స్పష్టమైన అభివృద్ధి పనులు చేపడతామని స్థానికులకు హామీ ఇచ్చారు.కాగా, ఈ తీర్పు బీజేపీ నాయకత్వానికి ఒక రాజకీయ సందేశాన్ని ఇచ్చిందని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. ‘బీహార్ ముఖ్యమంత్రిగా ఒక మంచి వ్యక్తిని నియ మించాలని బాంకీపూర్ ప్రజలు బీజేపీ నాయ కత్వానికి స్పష్టమైన సందేశాన్ని పంపారు. ఎంపికయ్యే వ్యక్తి సమర్థుడై, నిజాయితీ పరుడై ఉండాలి. అసలు ముఖ్యమైన విషయం బీహార్ అభివృద్ధి’ అని ఆయన అన్నారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Editor : MANASANI KRISHNA REDDY

# యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

**మంథని, ఆగస్టు 3 :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించి బొక్కలవాగు సందరీకరణ పనులను ప్రారంభించారు. పోలీసు ఉద్యోగాల కోసం నిర్వహించే 3 నెలల శిక్షణ కోసం మన ఊరు-మన కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మంథని క్యాంపు కార్యాలయంలో హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, కలెక్టర్, అధికారులతో కలిసి పరిశ్రమల అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించారు. టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి ఉచిత హెల్మెట్లను పంపిణీ చేశారు. సివిల్ ఆసుపత్రిలో డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని వైద్య సేవల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించే అభివృద్ధి కార్యక్రమాలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ప్రస్తుతం మరో 7 వేలకుపైగా పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఈ అవకాశాన్ని యువత పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. రాబోయే మూడు నెలలు జీవితాన్ని మార్చే కాలంగా భావించి స్పష్టమైన లక్ష్యంతో సిద్ధం కావాలని సూచించారు. కోచింగ్ సెంటర్‌లో అత్యుత్తమ శిక్షణతోపాటు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్, వసతి, భోజన సౌకర్యాలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక వసతులు అన్నింటినీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాష్ట్రానికి మరిన్ని నాణ్యమైన పెట్టుబడులు రావడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. బొక్కలవాగు వద్ద గార్డెనింగ్, ఓపెన్ జిమ్ అప్‌గ్రేడేషన్, వాకింగ్ ట్రాక్, చిన్నారుల కోసం పార్కు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి పనులను సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టాలని హిందుస్థాన్, కోకాకోలా బెవరేజెస్ సంస్థను కోరగా, సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందించి రూ. 2 కోట్ల నిధులు అందించారన్నారు. మంథనిలో రోడ్ల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పలు పనులను ప్రభుత్వం ప్రాధాన్యతతో చేపడుతోందన్నారు. కార్యక్రమాల్లో ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్‌రెడ్డి, ఈఆర్‌సీ మెంబర్ శశిభూషన్‌కాచే, పీఏసీఎస్, ఏఎంసీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, నేతలు సెగ్గెం రాజేష్, శివ, ప్రవీణ్, సత్యం, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రతినిధులు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఓటమెరుగని చోట ఘోర పరాజయం

**బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు దిమ్మతిరిగే షాక్**

**బాంకీపూర్ ఉపఎన్నికలో ప్రశాంత్ కిశోర్ గెలుపు**

**19 వేల పైచిలుకు మెజారిటీతో ఘన విజయం**

**మూడుచోట్ల బైపోల్.. బీజేపీకి దక్కింది ఒక్కటే**

**మధ్యప్రదేశ్ దతియాలోనూ కమలం పరాజయం**

**గుజరాత్ మంజల్‌పూర్‌లో పడిపోయిన మెజారిటీ**

**జెన్‌జీ నిరసనల ప్రభావమేనంటున్న విశ్లేషకులు**

**పాట్నా, ఆగస్టు 3:** బీహార్‌లో బీజేపీ కంచుకోట బద్ధలైంది. బాంకీపుర్ అసెంబ్లీ ఉప ఎన్ని కలో జన్ సురాజ్ వ్యవస్థాపకుడు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చరిత్ర సృష్టించారు. బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాను 19,324 ఓట్ల తేడాతో ఓడించి తన పార్టీకి ఆయన తొలి ఎన్నికల విజయాన్ని అందించారు. బీహార్‌లో 30 ఏండ్లకు పైగా కమలం పార్టీ కంచుకోటగా నిలిచిన బాంకీపుర్ అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకుని తన మొదటి ఎన్నికలోనే బీజేపీకి ఊహించని ఘోర పరాజయాన్ని ఆయన చవి చూపించారు. ప్రశాంత్ కిశోర్‌కు 64,151 ఓట్లు రాగా సిన్హాకు 44,827 ఓట్లు లభించాయి. ఆర్‌జేడీ అభ్యర్థి రేఖా గుప్తా 14,273 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. తొలి రౌండ్ ఓట్ల లెక్కింపు నుంచే ప్రశాంత్ కిశోర్ ఆధిక్యతను కనబరుస్తూ వచ్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం, తదనంతరం ఏప్రిల్‌లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక వ్వడంతో బాంకీపుర్ బీజేపీ ఎమ్మెల్యే పదవికి నితిన్ నబిన్ రాజీనామా చేయాల్సి రావడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. 1995 నుంచి నబిన్ తండ్రి దివంగత నవీన్ కిశోర్ సిన్హా, ఆ తర్వాత స్వయంగా నితిన్ నబిన్ బాంకీపుర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. తద్వారా ఈ స్థానాన్ని బీజేపీకి ఒక కంచు కోటగా మార్చారు. నితిన్ నబిన్, బీహార్ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి, దాదాపు 40 మంది కేంద్ర, రాష్ట్ర నాయ కులతో సహా అధికార ఎన్‌డీయే కూటమి తన సర్వశక్తులను ఒడ్డినప్ప టికీ ఘోర పరాజయాన్ని చవిచూడక తప్పలేదు. బాంకీపుర్‌లో ప్రశాంత్ కిశోర్ గెలుపు నితిన్ నబిన్‌తోపాటు బీహార్‌లో తొలి బీజేపీ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరికీ ఇది భారీ ఎదురుదెబ్బగా పరిగణించాల్సి ఉంటుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

**మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపు**

మధ్యప్రదేశ్‌లోని దతియా అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఘన్‌శ్యామ్ సింగ్ గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి అశుతోష్ తివారీని 6,016 ఓట్ల తేడాతో ఆయన ఓడించారు. బ్యాంకు మోసం, వంచన కేసులో ఢిల్లీ కోర్టు సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజేంద్ర భారతికి శిక్ష విధించడంతో ఏప్రిల్‌లో ఆయన అనర్హతకు గురయ్యారు. దీంతో దతియా అసెంబ్లీ ఉప ఎన్నిక అనివార్యమైంది.

**జెన్ జీ ఎఫెక్ట్!**

అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగలడం జెన్‌జీ నిరసనల ప్రభావ మేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు. తాజాగా జరిగిన మూడు అసెంబ్లీ బైపోల్స్‌లో బీజేపీ రెండు చోట్ల ఓడిపోవడం, గుజరాత్‌లోనూ భారీగా మెజారిటీ తగ్గడంతో కమలం పార్టీపై యువత తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్న విషయం స్పష్టమవుతున్నదని చెబుతున్నారు. నీట్ పేపర్ లీకేజీపై ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో జెన్‌జీ పెద్ద ఎత్తున నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. విద్యార్థుల ఆందోళనకు దిగి వచ్చి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. స్వయంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రాతినిధ్యం వహించిన బాంకీపుర్ కంచు కోటలో కమలం పార్టీ ఓటమి పాలవ్వడంలో జెన్‌జీ నిరసనల ప్రభావం గణనీయంగా ఉన్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**గుజరాత్‌లో తగ్గిన బీజేపీ ఆధిక్యం**

వడోదర జిల్లాలోని మంజల్‌పూర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ తన సీటును నిలబెట్టుకున్నప్పటికీ భారీ స్థాయిలో ఓట్ల శాతాన్ని కోల్పోయింది. 2022 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీజేపీ గెలుపు ఆధిక్యత గణనీయంగా తగ్గిపోయింది. బీజేపీ అభ్యర్థి సతీశ్ గోవింద్‌భాయ్ పటేల్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి భికా భాయ్ రబారీని 30,630 ఓట్ల తేడాతో ఓడించారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానంలో బీజేపీ 1,00,754 ఓట్ల ఆధిక్యాన్ని సాధించింది. బీజేపీ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి యోగేశ్ పటేల్ జూన్‌లో మరణించడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.